# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

**తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్**

**డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.**

సర్క్యులర్ నెం. 7

తేది. 24-10-2017

**కామ్రేడ్,**

తేది. 24-11-2017 నాటికి ఎన్.ఎఫ్.టి.ఇ. 63 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్నది. కావున జిల్లా / బ్రాంచ్ కార్యదర్శులకు, విజ్ఞప్తి తేది. 24-11-2017న సమావేశాలు జరుపుకొని ఎన్.ఎఫ్.టి.ఇ. సాధించిన విజయాలు మరియు భవిష్యత్‌లో ఎన్.ఎఫ్.టి.ఇ. చేపట్టే కార్యక్రమాలను తెలియజేయాలని మనవి చేస్తున్నాను. లక్ష మంది క్యాజువల్ మజ్దూర్లను రెగ్యులర్ చేయుట మొదలు పి.ఎల్.ఐ. సాధించే వరకు చేసిన పనులను వివరించాలి. బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికులకు ప్రభుత్వ పి.ఎస్.యు.లో పెన్షన్ భద్రత కల్పించిన విధానాన్ని మరియు 60-40 ని తీసివేసిన విధానాన్ని కూడా వివరించాలి. మరియు బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన క్రొత్తవారికి కూడా పెన్షన్‌ను తీసుకురావడానికి ఎన్.ఎఫ్.టి.ఇ. చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తూ, 3వ పి.ఆర్.సి. గూర్చి మనము నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు తెలియజేయాలి. అదే విధంగా టవర్ కంపెని నిలుపుదలకు మన కార్యక్రమాలను వివరించాలి. ఈ సందర్భమున మీరందరికి విప్లవాభివందనాలు.

తేది. 04-10-2017న న్యూఢిల్లీలో బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న యూనియన్‌లు / అసోసియేషన్లు ఒకే త్రాటిపై రావడానికి ఎన్.ఎఫ్.టి.ఇ తన వంతు కృషి చేసింది. 3వ పి.ఆర్.సి. సాధించుటకు, బి.ఎస్.ఎన్.ఎల్. నుండి 66,000 టవర్‌లను విడదీసి టవర్ కంపెనీని ఏర్పాటు చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని ఒక కార్యక్రమాన్ని నిర్ణయించారు. మొదటి దశగా 16-10-2017 న ధర్నా కార్యక్రమము జరిగింది. దీనిపై సమీక్ష చేయుటకు 23-10-2017న తిరిగి సమావేశము కానుంది. తేది. 15-11-2017న ఎం.పి.లకు మెమోరాండములనిచ్చుట, 16-11-2017న అన్ని హెడ్ క్వార్టర్స్‌లలో మానవ హారము చేయుట, 12, 13 డిసెంబర్‌లో రెండు రోజుల సమ్మె చేయాలని నిర్ణయించారు. అప్పటికి పై రెండు సమస్యలు పరిష్కారం కానిచో నిరవదిక సమ్మెపై నిర్ణయం జరుగును.

పి.ఎల్.ఐ. గూర్చి వదంతులు చాలా వస్తున్నవి. వాస్తవంగా డైరెక్టర్ (హెచ్.ఆర్) ను గుర్తింపు కలిగిన నాయకులు కలిసి చర్చించినా పి.ఎల్.ఐ. గూర్చి ఇంత వరకు కమిటీ సమావేశం జరుగలేదు. కావున పి.ఎల్.ఐ. సమావేశము జరుపాలని సంబంధిత అధికారులకు తెలియజేసారు. సమావేశము జరిగిన తర్వాత వాస్తవాలు తెలియగలవు.

మన ఆల్ ఇండియా మహాసభలు మార్చ్ 14, 15, 16 తేదీలలో అమృత్‌సర్ పట్టణములో జరుగును. దాని గూర్చి పంజాబ్ సర్కిల్ నాయకత్వము చురుగ్గా సన్నాహాలు ప్రారంబించినది. అకామిడేషన్‌లో ఏదైనా సమస్యలు తలెత్తితే సమావేశము తేదీలలో మార్పు ఉంటుందని గ్రహించాలి. డెలిగేట్ ఫీజ్ గూడ రూ. 1000/-లు ఉంటుందని సూచన ప్రాయంగా తెలిసింది. పంజాబ్ రాష్ట్ర రిసెప్షన్ కమిటీ సమావేశము తర్వాత పూర్తి వివరాలు తెలియగలవు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 9, 10, 11 తేదీలలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు అయిన ఎ.ఐ.టి.యు.సి, ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు. హెచ్.ఎం.ఎస్. మొదలగునవి పిలుపునిచ్చాయి. దానిలో భాగంగా తేది. 09-11-2017 న కేంద్ర పి.ఎస్.యు.లు, స్టేట్ పి.ఎస్.యు.లు ధర్నా చేయాలని నిర్ణయించినారు. ఆ రోజున టెలికం, బ్యాంక్, పోస్టల్, డిఫెన్స్, ఎల్.ఐ.సి.లకు సంబంధించిన కార్మికులు పాల్గొంటారు. ఎన్.ఎఫ్.టి.సి. తరపున దేశం మొత్తంలో 300లకు పైగా కార్మికులు పాల్గొంటారని తెలియజేశాము.

మన యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశాలు విజయవాడ పట్టణములో ఈ నెల 12, 13 తేదీలలో దాసరి భవనములో జరిగినవి. వాటికి 5 సర్కిల్లు మినహాగా అన్ని రాష్ట్రాల ప్రతినిధులు హాజరైనారు. ఈ సమావేశములలో కొన్ని తీర్మాణాలు ప్రతిపాదించారు. (1) 15% ఫిట్‌మెంట్ తో 3వ పి.ఆర్.సి.ని సాధించుటకు కృషి చేయాలని, తేది. 01-01-2017 నుండి అలవెన్స్‌లు

కూడా రివిజన్ చేయాలని మరియు నాన్ ఎగ్జిక్యూటీవలకు వేజ్ రివిజన్ గూర్చి వేజ్ కమిటీని నియమించాలని మేనేజ్‌మెంట్‌పై వత్తిడి తేవాలని తీర్మానించారు. (2) ఏక పక్షంగా కేంద్ర ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్. ను బలహీన పరచుటకు టవర్ కంపెనీని ఏర్పాటును నిరసించాలని దానిని ఆపు చేయుటకు డిసెంబర్ 12, 13 తేదీలలో రెండు రోజుల సమ్మెను జయప్రదం చేయాలని అందరిని కోరుతూ తీర్మానించారు. (3) 2015-2016 సంవత్సరానికి పి.ఎల్.ఐ. సాధించుటకు పోరాటము చేయాలని కేంద్ర యూనియన్‌కు బాధ్యతనిస్తు తీర్మానించారు. (4) దేశంలో నున్న సి.ఎస్.సి.లలో 3000 సి.ఎస్.సి.లను ఔట్ సోర్సింగ్ విధానంతో నడిపించాలనే విధానాన్ని ఎన్.ఎఫ్.టి.ఇ. వ్యతిరేకించాలని నిర్ణయిస్తూ దొడ్డిదారిన ప్రైవేటు వారికి సి.ఎస్.సి.లను దారాదత్తము చేయటాన్ని కూడా వ్యతిరేకించాలని తీర్మానించినది. సి.ఎస్.సిలను నడుపుటకు క్రొత్తగా గ్రుప్ 'సి', 'డి' క్యాడర్లలో క్రొత్త నియామకాలను చేయాలని తీర్మానించినది. (5) 09-11-2017 న పార్లమెంటు వద్ద జరుగు ధర్మాలో ఎన్.ఎఫ్.టి.ఇ. పాల్గొనాలని తీర్మానించినది. (6) నూ ఢిల్లీలోని దాదా ఘోష్ భవన్ (యూనియన్ బల్డింగ్ ) పై అనిశ్చిత పరిస్థితిని చక్కబెట్టుటకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించినది. (7) దేశంలో ఎల్.జె.సి.యం/ ఆర్.జె.సి.యం. లు కార్పోరేట్ ఉత్తర్వు ప్రకారము చాలా చోట్ల జరుగటలేదు. దాని వల్ల స్టాఫ్ సమస్యలు పరిష్కరింపబడుట లేదు. సజావుగా కౌన్సిల్‌కి జరుగని ప్రదేశాలలో సాధారణ సమావేశములు జరుపుటకు బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ చొరవ తీసుకోవాలని తీర్మానించారు.కేంద్ర కార్యవర్గ సమావేశాలు జరుపుటకు ఆహ్వాన సంఘము ఒనర్చిన సదుపాయములకు కృతజ్ఞతలు.

50% డిపార్టుమెంటల్ కోటా జె.ఇ. (టి.టి.ఎ) పరీక్ష 20-1-2018న జరుగును. ఇది ఆన్‌లైన్ పరీక్ష. కావున పరీక్ష వ్రాయువారు ఆన్‌లైన్‌లో 15-12-2017 నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. చివరి తేది. 16-1-2018. ఇది 2016 రిక్రూట్ మెంట్ ఇయర్‌కు సంబంధించిన పరీక్ష. పరీక్ష ఫీజు రూ. 500/-లు ఓ.సి. వారికి, రూ. 250/- ఎస్.సి. క్యాటగిరి వారికి. ఈ పరీక్షలలో నెగెటీవ్ మార్కింగ్ పద్ధతి ఉన్నది. వ్రాసిన జవాబు తప్పుగా టిక్ చేస్తే దానికి కేటాయించిన మార్కులలో 25% తగ్గిస్తారు.

తెలంగాణాలోని ఖాళీల పరిస్థితి ఒ.సి. 362, ఎస్.సి. 79, ఎస్.టి. 50 మొత్తం 491.

నిబందనలు 10+2 ఉత్తీర్ణులై యుండాలి. తేది. 01-07-2016 నాటికి 55 సం॥ల వయస్సు ఉండాలి. మరియు అదే తేదీకి 9020-17430 స్కేల్‌లో 5 సం॥లు పూర్తి చేసి యుండాలి. తెలంగాణ వారికి హైదరాబాద్‌లో పరీక్ష నిర్వహించబడును.

టెలికం టెక్నీషియన్ పరీక్ష ఫలితాలు నవంబరు నెలలో వెలువడగలవని తెలిసినది. తొందరగా విడుదల చేయించుటకు ప్రయత్నిస్తున్నాము.

కారుణ్య నియామకాలపై సర్కిల్‌లో హెచ్.పి.సి. జరిగిన తర్వాత కార్పోరేట్ ఆఫీసు కూడా అప్రూ చేసింది. 46 పోస్టులు ఉన్నవని తెలిసినది. అర్హత సాధించిన వారికి నియామకాలు జరిపించుటకు ప్రయత్నిస్తున్నాము. తొందరలోనే అర్హులైన వారికి ఆర్డర్లు వస్తాయి. దీనితో అనగా తేది. 31-03-2017 నాటికి ఎ.పి. + తెలంగాణ నియామకాలు పూర్తి అవుతాయి. తదుపరి 31-03-2017 తర్వాత జరిగే నియామకాలు వారి వారి రాష్ట్రాలలో జరుగుతాయి.

తేది. 15-10-2017న పటాన్ చెరువులో బ్రాంచ్ సమావేశం జరిగింది. ఆ సందర్భంలో 17 మంది సభ్యులు నూతనంగా ఎన్.ఎఫ్.టి.లో చేరినారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి, అధ్యక్షులు, మరియు సర్కిల్ సహాయక కార్యదర్శి కూడా ఉన్నారు. దీనికి సహకరించిన బ్రాంచి సభ్యులకు మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు. అదే విధంగా నూతనంగా చేరిన వారికి పేరు పేరున సర్కిల్ యూనియన్ ధన్యవాదములు తెల్పియజేస్తుంది.

జోగిపేట బ్రాంచ్ ఎన్నికలు - చాలా కాలం తర్వాత జోగిపేట పట్టణములో ఎన్.ఎఫ్.టి.ఇ. బ్రాంచ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. తేది. 22-10-2017 జోగిపేటలోని కామ్రేడ్లు కా॥ వై. వెంకటేశ్వర్లు టి.టి., కా॥ అబ్దుల్ రషీద్ టి.టి., కా॥ రాజగోపాల్ రావు టి.టి.లను అధ్యక్ష, కార్యదర్శి, మరియు కోశాధికారిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి కా॥ బాల్‌రాజు జిల్లా అధ్యక్షులు, కా॥ పరుశురాములు జిల్లా కార్యదర్శి, కా॥ నరసింహా రెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి, కా॥ అర్జున్ మరియు కా॥ బాలరంగయ్య గార్లు హాజరైనారు. వీరందరికీ సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.

కేంద్ర ప్రభుత్వములోని పి.ఎస్.యు.ల ప్రతినిధులు తేది. 22-10-2017న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో ఒక వర్క్ షాపు నిర్వహించినారు. దీనికి టెలికం, కోల్, షిప్‌యార్డ్, హెచ్.ఎ.ఎల్. బి.డి.ఎల్. బి.హెచ్.ఇ,..ఎల్. మొదలగు కార్మిక సంఘాల నాయకులు హాజరైనారు. ఇప్పటి కేంద్ర ప్రభుత్వం దేశంలోని పి.ఎస్.యులన్నింటినీ (246) ఏదో సాకుతో మూసివేయాలనే తలంపుతో ఉన్నది. మరియు పి.ఎస్.యు. ల కార్మికులకు 3వ పి.ఆర్.సి.ని ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నది. కావున ప్రభుత్వ ఎత్తుగడలను త్రిప్పి కొట్టడానికి పి.ఎస్.యు.ల కార్మిక సంఘాలు ఈ వర్కషాపును నిర్వహించడం జరిగినది. దాని సారాంశం ఐక్యంగా ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాడాలని తీర్మానించినారు. మరియు నవంబర్ నెలలో 9, 10, 11 తేదీలలో పార్లమెంటు వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వర్క్‌షాపులో ప్రసంగించడానికి కేంద్ర సంఘాల నాయకులైన కా॥ డా॥ సంజీవయ్య గారు, ఐ.ఎన్.టి.యు.సి., కా॥ తపన్‌సేన్ గారు, సి.ఐ.టి.యు., కా॥ ఎల్లయ్య హెచ్.ఎం.ఎస్. గారు, కా॥ మహదేవన్, ఎ.ఐ.టి.యు.సి. గారు వచ్చి సందేశాలిచ్చారు. ఈ సమావేశాలలో ఎన్.ఎఫ్.టి. బి.ఎస్.ఎన్.ఎల్. తరపున సర్కిల్ కార్యదర్శి మరియు హైదరాబాద్ జిల్లా నాయకులు గుంటూరు జిల్లా కార్యదర్శి గారు హాజరైనారు.

**ఈ సర్క్యులర్ విడుదల చేసే రోజు వరకు 3వ పి.ఆర్.సి.పై పరిస్థితి**

15% పిట్‌మెంట్‌తో 3వ పి.ఆర్.సి. ఇవ్వడానికి 12-10-2017న జరిగిన బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు సమావేశములో ఏ నిర్ణయం తీసుకోకుండా తేది. 24-10-2017 నాటికి వాయిదా వేసినారు. కావున 24-10-2017న బోర్డు సమావేశం జరిగింది. దానిలో బి.ఎస్.ఎన్.ఎల్. డైరెక్టర్ (హెచ్.ఆర్.) మేడం గారు 15% ఫిట్‌మెంట్‌తో బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికులకు 3వ పి.ఆర్.సి. ఇవ్వాలని బోర్డు సభ్యులకు సవివరముగా తెలియజేశారు. ఆదే విధంగా బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన కొత్త ఉద్యోగులకు 2% సూపర్ ఆనివేషన్‌ను అధికం చేయుటపై కూడా వివరించినారు. (3+2 =5%) ఇంకా సమావేశము యొక్క మినిట్స్ రావలసి ఉన్నవి. అప్పుడు వివరాలు తెలియగలవు. బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి. మరియు డైరెక్టర్ (హెచ్.ఆర్) బి.ఎస్.ఎన్.ఎల్. కార్మికులకు 3వ పి.ఆర్.సి.ని ఇప్పించుటలో ధృడనిశ్చయముతో ఉన్నారని తెలిసినది. అంటే బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు వీరి ప్రతిపాదనను ఆమోదిస్తుందని నమ్మకంగా యున్నారు. ఆమోదం తెలిపిన తర్వాత ఇది డి.ఓ.టి.కి వెళ్తుంది. ఆ తరువాత మంత్రి గారికి కూడా వెళ్తుంది. అన్ని పద్ధతులు పూర్తి అయిన తరువాత డి.పి.ఇ. గైడ్ లైన్స్ ఇచ్చిన తరువాత బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ వేజ్ కమిటీని నియమించి, బి.ఎస్.ఎన్.ఎల్.లోని నాన్ ఎగ్జిక్యూటీలకు 3వ పి.ఆర్.సి.పై చర్చలు మొదలు పెడుతుంది. ఈ ప్రక్రియ సజావుగా జరగడానికి అన్ని యూనియన్లు / అసోసియేషన్లు ప్రయత్నిస్తున్నవి.

నిజామాబాద్ జిల్లాలో గత 2 నెలల నుండి 8 సి.ఎస్.సి.లు పనిచేయడం లేదు. అక్కడి మేనేజ్‌మెంట్ సి.ఎస్.సి.లలో స్టాఫ్‌ను నియమించుటకు బాధ్యతాయుతంగా నిర్వహించడం లేదు. దాని వలన బి.ఎస్.ఎన్.ఎల్.కు లాభమా ? నష్టమా? మీరే ఆలోచించండి? సర్కిల్ యూనియన్ అధికారులతో పలుమార్లు చర్చలు జరిపినా పరిష్కారము రావడములేదు. ఇది చాలా విచారకరం.

ధన్యవాదములతో..

భవదీయుడు

**(ఎ. రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్
హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్**

**కార్మికుల ఐక్యకత - వర్ధిల్లాలి**

**బి.ఎస్.ఎన్.ఎల్. - లాంగ్ లీవ్**